


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం ఆసిఫాబాద్

ఆదివారం 24 ఆగస్టు 2025 పేజీలు 05

## నవభారత సాక్షరత కార్యక్రమాన్ని జిల్లాలో సమర్ధవంతంగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య**

**మంచిర్యాల,ఆగస్టు 23, సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా



వయోజన విద్య కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య లతో కలిసి మండల విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని



సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కొరకు ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని, నిరక్షరాస్యతను పూర్తిగా తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, వయోజనులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఉల్లాస్– నవభారత్ సాక్షరత కార్యక్రమం ద్వారా 15 సంవత్సరాలు ఆ పైబడిన నిరక్షరాస్యులను గుర్తించి వారికి ప్రాథమిక అక్షరాస్యత, ప్రాథమిక విద్యతో పాటు కీలక జీవన నైపుణ్యాలు, ఆర్థిక అక్షరాస్యత అందించడం జరుగుతుందని తెలిపారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని మండల స్థాయిలో విజయవంతం చేసే విధంగా మండల విద్యాధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు చౌదరి, సత్యనారాయణ, డి.ఆర్.పి.లు జనార్దన్, సుమన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమృత్ 2.0 పనులు వేగవంతం చేయాలి




**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 23 సూర్య మేజర్ న్యూస్ :**
ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమృత్ 2.0 పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో కొనసాగుతున్న అమృత్ 2.0 పనులను తహసిల్దార్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ రమేష్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా నివాసాలకు త్రాగునీరు అందించడంతో పాటు అమృత్ 2.0 పథకంలో నిర్మిస్తున్న నీటి ట్యాంకుల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సబ్ కలెక్టర్ మనోజ్, తహసిల్దార్ కృష్ణ లతో కలిసి సందర్శించి వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, జ్వర పీడితులకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసి చికిత్స అందించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రోగులకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఆసుపత్రికి ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. డయాలసిస్ సెంటర్ ను పరిశీలించి కిడ్నీ బాధితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కన్నాల గ్రామంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు కొరకు అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు కొరకు శిబిరాలు

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి, సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి దీపక్ తివారి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 23 సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించేందుకు అంచనా శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి, సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి దీపక్ తివారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28వ తేదీన జిల్లాలోని కాగజ్ నగర్ మండలం సిర్సిల్ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని డివిజనల్ డిస్టిక్ సైన్స్ కేంద్రంలో, 29వ తేదీన ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరాల ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవసరమైన సహాయక పరికరాలు అందించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు దివ్యాంగత్వం చూపించే విధంగా 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ప్రభుత్వంచే జారీ చేయబడిన దివ్యాంగ ధ్రువపత్రం (40 శాతంకు మించి), లేని పక్షంలో ప్రభుత్వ వైద్యుడు జారీ చేసిన ధ్రువపత్రం, ఆదాయ ధ్రువపత్రం/ రేషన్ కార్డు (రేషన్ కార్డులో ఆదాయ వివరాలు ఉంటే ప్రత్యేక ఆదాయ ధ్రువపత్రం అవసరం లేదు), ఆధార్ కార్డు లతో శిబిరాలకు హాజరు కావాలని తెలిపారు. జిల్లాలోని అన్ని



ఐ.ఈ.ఆర్.పి.లు ఈ శిబిరానికి హాజరు కావడంతో పాటు విస్తృత ప్రచారం చేసి అవసరమైన పిల్లలను హాజరు పరిచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా సమగ్ర శిక్ష ఐ.ఈ. విభాగం సమన్వయకర్త కటుకం మధుకర్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారని తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**బోథ్: ఆగస్టు 23, సూర్య మేజర్ న్యూస్ :**
విమలాకర్ ఫౌండేషన్ మరియు కిమ్స్ రీసెర్చ్ అండ్ ఫౌండేషన్ సెంటర్ సౌజన్యంతో పీపుల్స్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం బోథ్ మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్ లో నిర్వహించిన ఉచిత జీఐ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరంకు విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరానికి బోథ్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుండి సుమారు 400 మంది పైగా ప్రజలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో రక్తపరీక్షలు సీబీపీ, సీరమ్ క్రియాటినిన్, రాండమ్ బ్లడ్ షుగర్, లివర్ ఫంక్షన్ టెస్ట్, లిపిడ్ ప్రొఫైల్ తో పాటు ఎండోస్కోపీ, అల్ట్రాసౌండ్ (అబ్డమెన్ %ఁ% పెల్విస్), ప్రాక్టోస్కోపీ, ఈసీజీ వంటి రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం ఫలితాలను అందజేశారు. రిపోర్ట్ ల ఆధారంగా వైద్యులు మందులను సూచించారు. వ్యాధి లక్షణాలను బట్టి ఆహారపు అలవాట్లు మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి మార్పులపై సలహాలను సూచనలను వైద్యులు అందించారు. అనంతరం డా. విమలాకర్ రెడ్డి మాట్లాడుతూ బోథ్ ప్రాంతంలో వైద్య శిబిరాన్ని నిర్వహించడం తృప్తిని కలిగించిందని అన్నారు. ప్రజలు ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. ప్రాథమిక స్థాయిలో క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించుకోవడం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన డాక్టర్లు, వైద్య సిబ్బంది మరియు వాలంటీర్లకు టీమ్ విమలాకర్ ఫౌండేషన్ కృతజ్ఞతలు తెలిపింది.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**- వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్**




**లక్షెట్టిపేట, ఆగస్టు 23, సూర్య మేజర్ న్యూస్ :** మున్సిపల్ పరిధిలోని మహాలక్ష్మి వాడ 4 వ వార్డు లో శనివారం వైద్య శిభిరం నిర్వహించారు. ఆంటీ లార్వా ఆపరేషన్, డ్రైడే పై వార్డు ప్రజలకు అవగాహన కల్పించినట్లు వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షెట్టిపేట మండలంలోని వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో వైద్యసిబ్బంది విస్తృతంగా పర్యటిస్తూ పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. ఈ వర్షాకాలంలో ప్రజలందరూ జాగ్రత్తగా అప్రమత్తంగా వుండాలని ఇంటిపరిసరాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలని వైద్యాధికారి సూచించారు. ఈ సీజన్ లో వారానికి రెండు రోజులు డ్రైడే నిర్వహించి నీటి నిల్వలను తొలగించుకుంటే డెంగ్యూ, చికెన్ గున్యా జ్వరాలబారిన పడకుండా వుంటామని తెలిపారు. దోమలు పుట్టకుండా మరియు కుట్టకుండా ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. గ్రామాల్లో వైద్యశిభిరాలు నిర్వహిస్తూ డ్రైడే పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. డెంగ్యూ అనుమానిత లక్షణాలతో వున్న వారి ఇళ్ళలో పైరేత్రియమ్ పిచికారీ చేస్తున్నామని అలాగే డ్రైనేజీ లలో నీటి గుంటలలో దోమల లార్వాలను చంపడానికి ట్రిమిఫాస్ అనే మందును వేస్తున్నామని అన్నారు. ఈ వైద్యశిభిరాలలో ఆయా గ్రామాల ఏఎన్ఎం లతో పాటు ఎంఎల్ హెచ్ పీలు ,హెల్త్ అసిస్టెంట్లు, ఆశాకార్యకర్తలు మరియు వైద్య సిబ్బంది పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్ శోభ, ఎంఎల్ హెచ్ పీ రజిత, ఏఎన్ఎం విజయ, హెల్త్ అసిస్టెంట్లు గఫూర్, ఇసాక్ అహ్మద్, వేణు, బ్రీడింగ్ చెకర్ బాలాజీ మరియు ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

## మహాభారతాన్ని గోండి భాషలో అనువదించిన ఉపాధ్యాయుడికి సన్మానం

**గుడిహత్నూర్ ,ఆగస్టు 23 , మేజర్ సూర్య న్యూస్:**

ఏఐ సహాయంతో గోండి, కొలామి లాంటి భాషల్లో వార్తలు అనువాదం చేస్తూ,గోండి భాషలో సైతం మహా భారతాన్ని అనువాదంచేసి,అంతరించిపోతున్న ఆదిమ, గిరిజన భాషల పరిరక్షణకు ఉపాధ్యాయుడు తొడసం కైలాష్ చేస్తున్న కృషి అభినందనీయమని రత్న సాన్వి



వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉపారపు అన్నారు. ఇటీవలే ఢిల్లీలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్రపతి తేనేటి విందును స్వీకరించి తిరిగి వచ్చిన తొడసం కైలాష్ ను శనివారం మండలం లోని తోషం గ్రామంలో శాలువాతో సన్మానించి అంబేద్కర్ ఫొటో బహుకరించారు. ఈ సందర్భంగా సత్యరాజ్ మాట్లాడుతూ ఆదివాసీ సంప్రదాయాలను, భాషలను సంరక్షిస్తూ, గోండి భాషలో పండోక్న మహా భారత్ కథ అనే పుస్తకాన్ని సైతం రాయడం గర్వించదగ్గ విషయమని ఈ విషయాన్ని మన్ కీ బాత్ లో దేశ ప్రధాని సైతం ప్రశంసించారని ఆయన అన్నారు. అలాగే ఏఐ సాయంతో గోండి, కొలామిలో వార్తలను అనువాదించడం వందలాది పాటలు రాయడం, పాడడం లాంటివి చేస్తు ఆదివాసీ సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాలనే ఒక గొప్ప లక్ష్యంతో పని చేస్తున్న కైలాష్ గారి కృషి మరువలేనిదని ఆయనఅన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు రాహుల్, గ్రామ పటేల్ మెస్రం భగవన్ దాస్,స్థానికులు సతీష్, మురళి, వెంకటి,నారాయణ సీతారాం,కలబాయి, లక్ష్మి బాయి సత్తెమ్మ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే పిఎస్ఆర్ ఆరోగ్యం బాగుపడాలని ప్రత్యేక పూజలు

**మందమర్రి, ఆగస్టు 23, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం కుదుటపడి త్వరగా కోలుకొని ప్రజాసేవలో పునరఅంకితం కావాలని భగవంతుణ్ణి కోరుతూ చెన్నూరు పిసిసి సభ్యులు నూకల రమేష్ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత నెల రోజులనుండి ఆరోగ్యం బాగాలేక హైదరాబాద్ లో చికిత్స పొంది అనారోగ్యంతో ప్రజల్లోకి రాలేకపోయారు. చికిత్స నిమిత్తం సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలొకి తిరిగి వస్తున్న సందర్భంగా ఉమ్మడి



ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూరు పిసిసి సభ్యులు నూకల రమేష్ మాట్లాడుతూ మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో బడుగు బలహీన వర్గాలకు సేవా చేయాలని, నిండు నూరేండ్లు ఆరోగ్యంగా ఉండి ప్రజలకు సేవ చేయాలని ఆ భగవంతుణ్ణి వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎం.డి నయీం, జిల్లా ప్రధాన కార్యదర్శి రెవెల్లి శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధం జనార్ధన్, యువజన నాయకులు నడిగోట నరేందర్, కోప్పర్తి నవీన్,రంజిత్, అనిరుధ్, సుద్దాల విజయ్, బంగారి అశోక్, అక్బర్, ఉప్పులేటి సంతోష్, బొద్దుల సురేష్, చందు, నరేష్, శ్రీనివాస్, జుగేష్ తదితర నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో మట్టి వినాయకుల తయారీ

**ఖానాపూర్ టౌన్ ఆగస్టు 23 సూర్య మేజర్ న్యూస్**

పర్యావరణానికి ఎలాంటి నష్టం కలిగించని మట్టి వినాయకుల ప్రతిమలను శనివారము మస్కాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారు చేసి అందరి మన్నలను చూరగొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు మాట్లాడుతూ వినాయకుల తయారీ లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో పాటు ఆకర్షణీయంగా కనిపించే ప్రమాదకరమైన రంగులను వాడడంతో పర్యావరణానికి తీవ్రమైన నష్టం కలుగుతుందని అన్నారు. భూగర్భ జలాలు, నదులు కలుషితం కాకుండా ఉండాలంటే మట్టి వినాయకులను మాత్రమే వాడాలని కోరారు. పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణతో విద్యార్థులు తయారుచేసిన వినాయకులను వారి వారి ఇంటిలో పూజిస్తారని, మిగిలిన వాటిని ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ తయారీ కార్యక్రమంలో హెచ్ఎం బోనగిరి నరేందర్ రావు,కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య,ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.







## కార్మెల్ స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్

**- రుచికరమైన వంటలు తయారు చేసి పట్టుకొచ్చిన విద్యార్థులు**

**మంచిర్యాల, 23 ఆగష్టు, సూర్య మేజర్ న్యూస్ :**

ఆహా ఏమి రుచి అనరా మైమరచి.. అనే సినిమా పాటను మైమరిపించేలా పలు రకాల వంటకాలను తయారు చేసి స్థానిక కార్మెల్ పాఠశాలలో ప్రదర్శించారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన ఈ ఫుడ్ఫెస్టివల్



కార్యక్రమంలో 6వ తరగతి విద్యార్థులు వివిధ రకాల ఆధునిక, సాంప్రదాయ వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ సారూప్య మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. జంక్ ఫుడ్తో పోశకాలున్న ఆహారాన్ని మర్చిపోతున్న ప్రస్తుత తరుణంలో సాంప్రదాయ వంటకాల ప్రాధాన్యతను తెలిపేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ సీమా,సిస్టర్ సోఫీ ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 23, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ పట్టణ పరిసర ప్రాంతాలలో పేదవారికి ఆపద వస్తే మేమున్నామంటు ముందుకొచ్చి పేదవారికి ఆర్థిక సహాయం అందిస్తున్నారు ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు. అందులో భాగంగానే రామకృష్ణపూర్ పట్టణంలోని మల్లికార్జున నగర్ కి చెందిన సంధవేణి నాగమణి అనే పేదింటి మహిళకు 10 వేల చెక్కును ఆర్థిక సహాయం అందించారు. నాగమణి కి హై బిపి వచ్చి, మెదడులో నరం తెగి రక్తం గడ్డ కట్టడంతో కరీంనగర్ లోని ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించారు. పేద కుటుంబం కావడంతో మెరుగైన వైద్యం కొరకు కుటుంబ సభ్యులు దాతల సహాయం కోరడంతో ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వారి ఇంటికి వెళ్లి నాగమణి కుమారుడు రాజు, సంతోష్ లకు 10,000/- వేల చెక్కును ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడారు.. నిస్సహాయ స్థితిలో ఉండి సహాయం కోసం ఎదురు చూసే, ప్రతి ఒక్కరికి ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలుస్తుందని తెలిపారు. నేటి యువత సేవా కార్యక్రమలలో ముందుండాలని కోరుతున్నామని అన్నారు. దాతలు ఇంకెవరైనా ఉన్నట్లయితే పేద కుటుంబానికి అండగా నిలవాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్స్ జెట్టి శ్రీనివాస్, బీనవేన సంపత్, సట్ల మహేందర్, సభ్యులు కోడిపాక అశోక్, ఎం తిరుపతి, బి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో ఆవు మృతి

**జైపూర్ ఆగస్టు 23 సూర్య మేజర్ న్యూస్**

జైపూర్ మండల కేంద్రంలోని ఎస్ టి పి పి పవర్ ప్లాంట్ సమీపంలో జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనం



ఢీకొనడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది ప్రతిరోజు రాత్రివేళలో పశువులు గుంపులు గుంపులుగా రహదారులపై పడుకోవడం వాహనాలకు అడ్డుపడడం వల్ల తరచుగా ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు జాతీయ రహదారిపై పశువులు తిరగడంతో వాహనాలకు ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని పేర్కొన్నారు ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని పశువుల యజమానులకు అధికారులు పశువులు రోడ్డుపై రాకుండా కఠినంగా హెచ్చరించాలని రహదారులపై పశువుల విడిచిపెట్టకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు

## శిశుమందిర్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

**భైంసా టౌన్,ఆగస్ట్ 23,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మంది సుభద్ర వాటిక, పులే నగర్ పాఠశాల విద్యార్థులకు గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో బి.ఎం.ఐ పరీక్షలను నిర్వహించారు. అంతేగాకుండా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత,యోగ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంగ్లీష్ మీడియం అకాడమీ ఇన్చార్జ్ సట్ల పోతన్న,గురుకృపా ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్,విద్యార్థులు ఉన్నారు.



# పని భారం తగ్గించి విఓఏలకు కనీస వేతనం 26000 ఇవ్వాలి

**- కుటికెల ఆనంద్ రావు సీఐటీయూ మండల కన్వీనర్**

**కెరమెరి సూర్య మేజర్ న్యూస్ :**

ఐకె పి వెలుగులో క్షేత్ర స్థాయి లో పని చేస్తున్న గ్రామ సమైక్య సంఘం అసిస్టెంట్ లు తెలంగాణ ఎస్ ఇ ఆర్ పి సంస్థ మొత్తం 67 రకాల పనులు చెపించుకుంటునారు. ఎస్ హెచ్ పర్మిషన్ నుంచి మొదలుకొని సంస్థ పనులు, ప్రభుత్వ పథకాల పనులతో పాటుగా విద్యాసంస్థలు స్కూల్ యూనిఫాం, ఉల్లాస్, తో సహా అదనంగా పనులు అప్పజెప్పి ఆన్లైన్, ఆఫ్ లైన్ పనులు అన్ని తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారు, అతి తక్కువ వేతనం తో పని చేస్తున్నారు ఉద్యోగ భద్రత లేదు సమస్యలు వస్తే పట్టించుకునే నాధుడే లేడు విద్య బోధన ట్రైనింగ్ పేరుతో ఇబ్బంది పెట్టే నిర్ణయం వెనక్కి తీసుకోవాలి లేనిడలో సీఐటీయూ ఆధ్వర్యంలో విఓఏ ల పక్షాన పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము ఈ



కార్యక్రమంలో ఐకేపీ విఓఏల మండల అధ్యక్షుడు అనిశెట్టి రమేష్ ఉపాధ్యక్షుడు మగాడే రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు

# నేరాల నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణ కై కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం





**- సరైన పత్రాలు లేని 24 ద్విచక్ర వాహనాలు స్వాధీనం,**
**- గంజాయి మొక్క పండిస్తున్న ఒకరిపై కేసు నమోదు**
**- సిఐ సత్యనారాయణ**

**కెరమెరి సూర్య మేజర్ న్యూస్ :**

నేరాల నియంత్రణకు పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించినట్లు వాంకిడి సీఐ సత్యనారాయణ తెలిపారు. జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ , ఏఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం కెరమెరి మండలంలోని కొరారి,అంబరావుగూడలో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 24 ద్విచక్ర వాహనాలు, స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అంబారావుగూడా కు చెందిన నైనీ చిన్న రాజం ఇంటి పెరట్లో, ఒక గంజాయి మొక్కను గుర్తించి స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. గ్రామంలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు కనపడితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ వాహనాలు కొన్న తప్పనిసరిగా వాహనాలకు సంబంధించిన పత్రాలు ఉంచుకోవాలని సూచించారు మద్యం తాగి వాహనం నడపకూడదని హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు గంజాయి, గుడుంబా, రేషన్ సరఫరా వంటివి తమ దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 ను సంప్రదించాలని, లేదా నేరుగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెరెమేరి ఎస్సై మధుకర్, 20 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ అధికారులు సిబ్బంది కృషి చేయాలి




**- జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్**
**- కెరమెరి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ**

**కెరిమెరి సూర్య మేజర్ న్యూస్ :**

శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ అధికారులు సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీస్ అన్నారు శనివారం కెరమేరీ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి పలు విభాగాలను సమీక్షించారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని రికార్డులు, ఎఫ్ ఐ ఆర్ రిజిస్టర్లు, జీడి , చార్జ్ షీట్లు, కేస్ డైరీలు, మరియు ఇతర అధికారపత్రాలను పరిశీలించారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రత మరియు భద్రత పరంగా అవసరమైన సూచనలు అందించారు. పెండింగ్ లో ఉన్న కేసుల గురించి ఎస్ హెచ్ ఓ మధుకర్ నుంచి వివరాలు తెలుసుకొని, త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీలో స్టేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై వారి విధి నిర్వహణ, ప్రజలపై దృష్టి, నైతిక బాధ్యతలపై మార్గనిర్దేశనం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు నేరాల నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్ డ్యూటీలో ఉన్నప్పుడు డయాల్ 100 కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటన స్థలానికి చేరుకునేలా ఉండాలని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నిష్టతో పని చేయాలని, పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంచే విధంగా ప్రజలతో వ్యవహరించాలని సూచించారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అవసరమైన ప్రదేశాల్లో సరైన బందోబస్త్ నిర్వహించి, ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని సూచించారు.

## కేవైసీ అప్డేట్ చేసుకోవాలి

**నస్పూర్, ఆగస్టు 23, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు సీతారాం పల్లి శాఖ ఖాతాదారులందరు, భారతీయ రిజర్వు బ్యాంకు నిబంధనల ప్రకారం తమ యొక్క ఖాతాలను కేవైసీ అప్డేట్ చేసుకొనవలసి ఉంటుందని, శాఖ నిర్వహణ అధికారి జి నరసింహస్వామి తెలియజేశారు. ఇందుకోసం గాను, ఖాతాదారులు తమ యొక్క ఆధార్ కార్డును, పాన్ కార్డును, ఫోన్ నెంబరును బ్యాంకు శాఖలో ఇవ్వడం వలన, ఖాతాకు వాటిని అనుసంధానం చేయడం జరుగుతుందని, ఆయన అన్నారు.

## నేడు విద్యుత్ కి అంతరాయం

**నస్పూర్, ఆగస్టు 23, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ పట్టణములోని పలు కాలనీలలో విద్యుత్ ఉపకేంద్రములో మరమ్మత్తులు నిర్వహిస్తున్నందున, ఆదివారం విద్యుత్ లో, అంతరాయం ఉంటుందని, విద్యుత్ శాఖ ఏఈ ఒక ప్రకటనలో తెలిపినారు. నస్పూర్,తీగల పహాడ్, సీతారాంపల్లి నస్పూర్, హౌసింగ్ బోర్డ్, ఆర్ అండ్ ఆర్ కాలనీ, సిసిసి, అభినవ కాలనీ, పటేల్ కాలనీ, శ్రీపాద సిటీ, రెడ్డి కాలనీ, , ప్రగతి నగర్, రిటైర్మెంట్ కాలనీ, రాజీవ్ నగర్, గల ఏరియాలో ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు అంతరాయం ఉంటుందని అన్నారు.

## ఘనంగా మాజీ జెడ్పిటిసి డాక్టర్ అజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు

**వాంకిడి ఆగస్టు 22 సూర్య మేజర్ న్యూస్ :**

వాంకిడి : వాంకిడి మండల మాజీ జెడ్పిటిసి, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ అజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. వాంకిడి పార్టీ కార్యాలయం ముందు సన్నిహితులు, రాజకీయ పార్టీలు, కుల సంఘాల నాయకులు, అభిమానులు భారీగా హాజరై వేడుకలకు మరింత వైభవం తీసుకొచ్చారు. జన్మదినాన్ని




పురస్కరించుకొని అజయ్‌కుమార్ అభిమానులు కేక్ కట్ చేసి, మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతరం పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ డాక్టర్అ జయ్‌కుమార్ రాజకీయ, సామాజిక సేవల గురించి ప్రస్తావిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన ఎల్లప్పుడూ ముందుండే నాయకుడని అభినందించారు. వాంకిడి అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మౌల్కర్ మాట్లాడుతూ %-% “అజయ్‌కుమార్ ఎప్పుడూ పేద, బలహీన వర్గాల పక్షాన నిలబడి, ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. అలాంటి నాయకుడి పుట్టినరోజు మనందరికీ పండుగ వంటిదే” అన్నారు. అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు దుర్గం సునీల్‌కుమార్ మాట్లాడుతూ %-% “డాక్టర్ అజయ్‌కుమార్ యువతకు ఆదర్శం. ఆయన పాదచిన్హాల్లో నడవడం గర్వకారణం” అని తెలిపారు. ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షులు జయంత్‌కుమార్, ప్రెస్‌క్లబ్ నాయకులు వెంకన్న మాట్లాడుతూ అజయ్‌కుమార్ ఎల్లప్పుడూ మీడియా, జర్నలిస్టులకు అండగా ఉంటారని పేర్కొన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు గోపీనాథ్ ఒండ్రె, కాంగ్రెస్ నాయకులు నాగభూషణం, జీవన్, రమేష్ తదితరులు మాట్లాడుతూ రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నా ప్రజా సమస్యల పరిష్కారంలో అజయ్‌కుమార్ తపన ప్రశంసనీయం అన్నారు. అదే విధంగా టీఆర్ఎస్ యువజన నాయకులు ఎంగిలి రాకేష్, ఆశితోష్, పసుపునూరి ప్రశాంత్ తదితరులు మాట్లాడుతూ అజయ్‌కుమార్ యువతను రాజకీయాల్లోకి ప్రోత్సహిస్తూ, మార్గదర్శకత్వం వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అందరూ డాక్టర్ అజయ్‌కుమార్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన ఆయురారోగ్యాలతో ఉండి, ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు.

## భవాని జాతర ఏర్పాట్లు పరిశీలన



**వాంకిడి ఆగస్టు 23 సూర్య మేజర్ న్యూస్ :**

వాంకిడి: మండలంలోని సరాండి గ్రామ సమీపంలో గల భవానీ గుట్ట వద్ద నిర్వహించే జాతర ఏర్పాట్లను ఎస్సై మహేందర్ శనివారం స్థానికులతో కలిసి పరిశీలించారు. ప్రతీ ఏట పొలాల అమావాస్య మరుసటి రోజున బడగ రోజున గుట్ట వద్ద జాతర నిర్వహిస్తుంటారు. మహారాష్ట్రతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివస్తుంటారు. దీంతో భక్తులు ఇబ్బందులు పడకుండా పోలీసులు తగు చర్యలు తీసుకుంటున్నారు. వర్షాలతో బురదమయంగా మారిన రోడ్డుపై మొరం మట్టి పోయించి మరమ్మతులు చేపట్టారు. ఆయన వెంట గ్రామస్తులు ఉన్నారు.

# బుద్ధుని పంచశీల ఆచరణే ప్రశాంత జీవనానికి మార్గం

**వాంకిడి ఆగస్టు 23 సూర్య మేజర్ న్యూస్ :**

తథాగత భగవాన్ బుద్ధులు చూపించిన పంచశీల మార్గాలను ఆచరించడం వలన ప్రతి ఒక్కరూ ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని నిజామాబాద్‌కు చెందిన బౌద్ధ గురువు బంతే బుద్ధ శరన్ పేర్కొన్నారు. శనివారం వాంకిడి మండల కేంద్రంలోని భీమ్‌నగర్‌లో నిర్వహించిన సామాజిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని బౌద్ధ బోధనలను ప్రజలకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా బంతే బుద్ధ శరన్ మాట్లాడుతూ నేటి ఆధునిక జీవన విధానంలో ఒత్తిడులు, ఆందోళనలు అధికమవుతున్న తరుణంలో బుద్ధుని పంచశీలలను అనుసరించడం వల్ల ప్రశాంత జీవనం పొందవచ్చని తెలిపారు. పంచశీలలు పాటించిన వ్యక్తి నడుస్తుంటే పంచభూతాలే ఆయనకు దిక్కులనుంచి స్వాగతం పలుకుతాయని ఆయన ఉద్ఘాటించారు. కరుణ, దయ, వాత్సల్యం వంటి గుణాలు మనిషి జీవితంలో నుండి క్రమంగా దూరమవుతున్నాయని, వీటిని తిరిగి ఆచరించడం ద్వారా సమాజంలో శాంతి, ఐక్యత నెలకొంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ (అశోక్ బోధి), బౌద్ధ చారులు సఖ్య మహా కశ్యప్, చైతన్య



బోధి, రామబాయి మహిళా మండలి అధ్యక్షురాలు గంగుబాయి కోబ్రగడే, అంబేడ్కర్ సంఘం నాయకులు అరుణ్‌కుమార్, మహిళా మండలి జిల్లా కార్యదర్శి వాణి, సభ్యులు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండలో పొలాల పండుగ





### - సమూహ ఐక్యతకు ప్రతీక

**సిరికొండ, ఆగస్టు 22 సూర్య మేజర్ న్యూస్ :**

సిరికొండ ప్రాంతంలోని పల్లెలో ఆదివాసీ, గిరిజనులు శుక్రవారం సాయంత్రం ఘనంగా పొలాల పండుగ జరుపుకున్నారు. గ్రామ పటేల్ ఆధ్వర్యంలో, హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే తోరున్ కోటి ఎద్దులు ఐదు చుట్టూ తిరిగి ప్రతి ఇంటికి చేరి శుభాకాంక్షలు అందించడం ద్వారా పండుగను సాంస్కృతిక సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పండుగ ద్వారా స్థానికులు తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడమే కాక, సమూహంలో ఐక్యత, సామూహిక ఉత్సాహం, పల్లె జీవన విధానానికి ప్రతీకగా ఈ వేడుక నిలిచింది. గ్రామ వాసులు, పండుగ వాతావరణం, ఉత్సాహం, కలతల మధ్య కూడా సాంస్కృతిక బద్ధతను ప్రతిబింబించే ఈ వేడుకలో పాల్గొనడం ద్వారా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, యువకులు, యువతులు, మహిళలు మరియు గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# చిన్న రైతుల ఖర్చు తగ్గించే కొత్త మందు

**ఆదిలాబాద్ మేజర్ న్యూస్ :**

పంటలు వేసిన రైతులకు కీటకాల దాడి అంటే భయం తప్పదు. ఒకసారి పంటపై రసం పీల్చే కీటకాలు విస్తరించగానే మొక్కలు క్షీణించిపోతాయి. పంట దిగుబడి తగ్గిపోతుంది. లాభం ఆశించిన రైతులు నష్టపోతారు. పదేపదే మందులు కొనుగోలు చేసి పిచికారీ చేయాల్సి రావడం వల్ల అప్పుల బారిన పడతారు. ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూపే ఉత్పత్తినే బేయర్ తాజాగా విడుదల చేసింది. కామలస్' అనే ఈ కొత్త మందు పంటలను లోపల నుంచే కాపాడుతుంది. వేర్ల ద్వారా ఆకుల వరకు మొక్కకు రక్షణ అందుతుంది. దీర్ఘకాలిక ప్రభావం కలిగించడం దీని ప్రత్యేకత. రైతులు పదే పదే మందులు వేసి శ్రమ, డబ్బు వృథా చేసుకోవాల్సిన అవసరం ఉండదు. రైతుల ఆర్థిక భారం తగ్గుతుంది. టమోటా,




వంకాయ, మిరపకాయ, క్యాబేజీ, బెండకాయ వంటి పంటలు వేసే రైతులకు ఇది మరింత ఉపశమనం కలిగిస్తుందని కంపెనీ చెబుతోంది. పంట ప్రారంభ దశల్లో వాడితే ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయి. చిన్న రైతులకూ ఇది సులభంగా అందుబాటులోకి వచ్చేలా 150 మిల్లీ, 300 మిల్లీ ప్యాక్‌లలో అందిస్తున్నారు.రైతు సంఘాల ప్రతినిధులు చెబుతున్నట్లు – "చిన్న రైతులు తరచూ ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కసారే స్ప్రే చేసి ఎక్కువకాలం పంట రక్షించబడితే రైతులు గణనీయమైన లాభం పొందుతారు. కామలస్ వాడకం రైతులకు కొత్త ఆశ చూపుతుంది" అని పేర్కొన్నారు.

# ఈవీఎం గోదాంను తలిఖీ చేసిన కలెక్టర్






### - కలెక్టర్ రాజర్షి షా

**అదిలాబాద్, ఆగస్టు 23 మేజర్ సూర్య న్యూస్ :**

ఈవీఎం గోదాం ను కలెక్టర్ రాజర్షి షా శనివారం తనిఖీ చేశారు త్రైమాసిక తనిఖీ బాగంగా జిల్లా కేంద్రంలోని శాంతినగర్ లోని ఈవీఎం గోదాం ను కలెక్టర్ తనిఖీ చేశారు ముందుగా గోదాం సీల్ పరిశీలించి అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి వీవీప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలించి తిరిగి సీల్ వేయించారు కలెక్టర్ మాట్లాడుతూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని గోదాం లోపల అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమంతించరాదని సెక్యూరిటీ గార్డ్ తెలిపారు సీసీ కెమెరా గదిలో వెళ్లి కెమెరాలు పనితీరును పరిశీలించారు అనంతరం తను రిజిష్టర్ లో సంతకం చేశారు ఆయన వెంట అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కూరగాయల సాగు ద్వారా గిరిజన రైతులు మెరుగైన ఆదాయం పొందాలి

### -ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్ట్ ఉద్యాన అధికారి, జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి డి నరసయ్య

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :**

గిరిజన రైతులు కూరగాయల సాగు ద్వారా మంచి ఆదాయం పొందాలి వారికి కావలసినటువంటి సాంకేతిక సలహాలు, సహాయ సహకారాలు




అందిస్తామని ఐటిడిఏ ప్రాజెక్టు ఉద్యాన అధికారి ఆదిలాబాద్ జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి శ్రీ డి నర్సయ్య అన్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల కూరగాయల సాగు గురించి అవగాహన కల్పించారు.శనివారం గుడిహత్నూర్ మండలంలోని మాన్కాపూర్, సోమవారం పేట లోని ఆదిమ గిరిజన రైతులకు (కొలమ రైతులకు) ఐటిడిఏ ద్వారా సీసీడీపీ నిధులతో కూరగాయల మినీ కిట్స్ (చిరు సంచి) ఇవ్వడం జరిగింది. 10 రకాల కూరగాయలు కలిగినటువంటి ఈ కూరగాయల సంచి ప్రాజెక్టు అధికారి చొరువతో ఇస్తున్నామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని నర్సయ్య గారు తెలిపార.గిరిజన రైతులకు మరిన్ని పథకాలను ఉద్యాన శాఖ ద్వారా వారికి అందజేసి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 60 మంది రైతులకు కూరగాయ విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి నర్సయ్య గారితో పాటు ఐటీడీఏ ఉద్యానాధికారి సందీప్ కుమార్, ఆర్పిజి ఎన్జీవో ప్రోగ్రాం ఆఫీసర్ రవికుమార్, ఏకలవ్య ఫౌండేషన్ ప్రతినిధి పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు హాజరయ్యే భక్తుల కొరకు రహదారి మరమ్మత్తు పనులు పూర్తి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

జిల్లాలోని వాంకిడి మండలం సరంధి గ్రామంలో ఈ నెల 23న భవాని జాతర జరుగనున్న నేపథ్యంలో జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రహదారి మరమ్మత్తు పనులు చేపట్టి పూర్తి




చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. పొలాల అమావాస్య సందర్భంగా జరుగనున్న జాతరకు వేలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని, రవాణాకు ఇబ్బందులు కలుగకుండా రహదారి మరమ్మత్తు కొరకు అందిన ప్రతిపాదనల మేరకు 60 వేల రూపాయలు మంజూరు చేసి పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా 1 కిలోమీటర్ మేర దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు చేయడం జరిగిందని తెలిపారు. భక్తులు జాతరకు హాజరై పండుగ వేడుకలా జరుపుకోవాలని తెలిపారు.

# ఏమ్మెల్యే ఆరోగ్యంగా ఉండాలని పూజలు

**కాసిపేట, ఆగస్టు 23, సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యంగా ఉంటూ, ప్రజా సేవలో ఉండాలని మంచిర్యాల నియోజకవర్గ కో ఆర్డినేటర్ వేముల కృష్ణ అన్నారు. గత కొద్ది రోజులుగా అనారోగ్య కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు పూర్తి ఆరోగ్యంతో నియోజకవర్గానికి విచ్చేస్తున్న ఏమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ



కాసిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గ రాజా రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కో ఆర్డినేటర్ వేముల కృష్ణ మాట్లాడుతూ రెండు దశాబ్దాల కాలంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ అలాగే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి ముఖ్య కారకుడైన ప్రేమ్ సాగర్ రావు ఎల్లవేళలా నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో పూర్తి ఆరోగ్యంతో ప్రజా సేవలో ముందుండి ఉమ్మడి ఆదిలాబాద్ ప్రజలకు సహాయసహకారాలు అందించాలని ఆ రాజరాజేశ్వరుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పూజలు నిర్వహించడం జరిగినదని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఆదర్ష్ వర్ధన్, మాజీ ఎంపీటీసీ భీమ్ రావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కనుకుల రాకేష్, యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ భోగే శ్రావణ్, కోడూరు విద్యాసాగర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ చందే నవీన్, సీనియర్ నాయకులు కూకట్ల దేవేందర్, సజ్జనపు చారి, పంబాల తిరుపతి, గోపు శ్రీనివాస్,మహేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఇనుముల రవి, రాజు, లక్ష్మణ్, సమ్మయ్య,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘర్ ఘర్ బీజేపీ - హర్ ఘర్ బీజేపీ కార్యక్రమం

**కాసిపేట, ఆగస్టు 23, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని ధర్మారావుపేట్ గ్రామంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బీజేపీ మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్



ఆధ్వర్యంలో ధర్మారావుపేట్ నాయకులు ముత్యాల నవీన్ తో ఘర్ ఘర్ బీజేపీ – హర్ ఘర్ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. సూరం సంపత్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి చేస్తున్న సేవలను, కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, గ్రామ సౌభాగ్యం బీజేపీతోనే సాధ్యపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధానకార్యదర్శి దేవనూర్ సంతోష్ , బిజెపి నాయకులు రమేష్ , కిరణ్ బూత్ కమిటీ సభ్యులు సాయి, అక్షయ్ ,నరేష్, ప్రదీప్, సిద్దు అంజు, తిరుపతి, పృధ్వి ,సందీప్, సతీష్, ఆదిరాం , మహేష్, రవి కిరణ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించాలి

**కాసిపేట,ఆగస్టు 23, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని దేవాపూర్ ఓరియంట్ (అదాని) సిమెంట్ కర్మాగారంలో ఈనెల 29న జరిగే యూనియన్ ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించాలని యూనియన్ అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్ రావు కోరారు. శనివారం కంపెనీ వద్ద గేట్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నాయకులు మాట్లాడుతూ సత్యపాల్ రావు 205 పైచిలుకు ఓట్లు సాధించి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సత్యపాల్ రావు మాట్లాడుతూ తరాజు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తను గెలిచాక కార్మికుల శ్రేయస్సు కొరకు పాటుపడతానని, హక్కులను సాధిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాల్వ సతీష్ రెడ్డి, బొల్లు రమణ రెడ్డి, మెరుగు శంకర్, యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి ... ఏరియా జీఎం జి దేవేందర్

**మందమర్రి, ఆగస్టు 23, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి ఆసుపత్రుల్లో కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందినపుడే కార్మికులు మనశ్శాంతిగా రక్షణతో కూడిన విధులు నిర్వహిస్తారని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ అన్నారు. శనివారం ఏరియాలోని కేకే డిస్పెన్సరీలో జరిగిన ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమానికి జీఎం ముఖ్య అతిథిగా పాల్గొని ఆసుపత్రి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ గనుల్లో ఎంతో కష్టపడి పనిచేసి, అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చిన కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అందినపుడే కార్మికుని జీవితం




ఆనందమయం అవుతుందని అన్నారు. కార్మికుని రక్షణ కోసం, గని స్థాయిలో గని అధికారులు, ఆరోగ్యం కోసం ఆసుపత్రుల్లో వైద్యులు అహర్నిశలు కృషి చేయాలన్నారు. ఆసుపత్రి సిబ్బంది అందరూ కష్టపడి పనిచేసి మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. మందమర్రి ఏరియా కార్మికుల వైద్య సమాచారం తో కూడినసుమారు 40 వేల" ఓ " ఫారాలను హాస్పిటల్ యాజమాన్యం కంప్యూటర్ సిస్టమ్ లోనికి అప్లోడ్ చేసిన నక్క సుష్మ, స్టాఫ్ నర్స్(కాంట్రాక్ట్), నడిమెట్ల సాహిత్య(జనరల్ అసిస్టెంట్)లకు ప్రశంసాపత్రాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (సివిల్) రాము, సీనియర్ పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యామ్ సుందర్, మెడికల్ సూపరింటెండెంట్ నాగేశ్వర్ రావు, డాక్టర్ శైలజ, డాక్టర్ శ్రీజ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు నేత

## సురవరం సుధాకర్ రెడ్డికి ఘనంగా నివాళి

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 23, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి నల్లగొండ పార్లమెంట్ సభ్యులు అమరజీవి కామ్రేడ్ సురవరం



సుధాకర్ రెడ్డి నిన్న రాత్రి స్వర్గస్తులైనారు వారు సిపిఐ పార్టీలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ ఈ రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను ఎదిరిస్తూ ముఖ్యంగా విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా పోరాడిన ప్రధాన ప్రతిపక్షంగా ఉండి విద్యుత్ ఉద్యమాన్ని నడిపించిన కామ్రేడ్స్ సురవరం సుధాకర్ రెడ్డి మరణించడం యావత్ ప్రపంచానికి తీరని లోటుగా కమ్యూనిస్టు పార్టీ అభిమానిస్తుంది వారి సంతాప సూచకంగా శనివారం రామకృష్ణాపూర్ లో నివాళులర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయ లింగయ్య. సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, సంపత్, మామిడి గోపి ఎస్ కిష్టయ్య, ఎగుడ మొండి, యువజన సమైక్య నాయకుడు ఇరవేణి రవీందర్, గుమాస మల్లేష్, ముతుకుల రాజన్న, గజ్జి రమేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో వడ్లకొండ కనకయ్య గౌడ్ కు ఆత్మీయ సత్కారం

**మందమర్రి, ఆగస్టు 23, సూర్య మేజర్ న్యూస్.**

186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలలో భాగంగా జిఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ నిజామాబాద్ వారి 15 వ వార్షికోత్సవం సందర్భంగా జిఆర్ మెమోరీయల్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ చైర్మన్ నరేష్, సెక్రెటరీ శ్రీనివాస్ గుప్తా ల చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షులు, మందమర్రి పాత బస్టాండ్ వ్యాపార సంఘనికి సేవలందిస్తున్న వడ్లకొండ కనకయ్య గౌడ్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి నిజాంబాద్ మాజీ జెడ్పి చైర్మన్ విట్టల్ రావు, రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కే హుస్సేన్, రాష్ట్ర కోశాధికారి మాధవ రెడ్డి, జగిత్యాల జిల్లా సీనియర్ ఫోటోగ్రాఫర్ రామ్మోహన్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు అప్పసు రాము, ప్రధాన కార్యదర్శి పోతరవేణి శ్వాస తిరుపతి, కోశాధికారి ముక్కెర శ్రీనివాస్, మందమర్రి పట్టణ అధ్యక్షులు పసుల వెంకటస్వామి, నస్పూర్ మండల అధ్యక్షులు అగ్గు సాగర్, నూనె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో వ్యక్తి మృతి

పెంబి, ఆగష్టు 23,సూర్య మేజర్ న్యూస్:

నిర్మల్ జిల్లా పెంబి మండల కేంద్రానికి చెందిన దార్గుల చిన్నయ్య గుండె పోటుకు గురై శనివారం మృతి చెందాడు. ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు.అయిన మృత్యువు తప్పకపోవడం ఆ కుటుంభాన్ని, బంధు,మిత్రులను కలచివేసింది. కొద్ది నెలల క్రితమే కూతురి వివాహం చేయగా,బతుకు దెరువుకని కుమారుడు గల్ఫ్ దేశానికి వెళ్ళాడు.అందరితో మంచిగా మెదిలే చిన్నయ్య హఠాత్మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## భైంసా ఆసుపత్రిలో ఉచిత బాడీ ఫ్రీజర్ సేవలు

**భైంసా టౌన్,ఆగస్ట్ 23,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సాయి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ముత్యంరెడ్డి వారి




మాతృమూర్తి కీర్తిశేషులు అమృత బాయ్ రెడ్డి జ్ఞాపకార్థం మరణించిన పార్థివ దేహాలకు భద్రపరచడానికి బాడీ ఫ్రీజర్ ను ఆసుపత్రిలో అందుబాటులో ఉంచారు.అవసరం ఉన్నవారు 9441375375,6300854960 నంబర్లకు సంప్రదించాల్సిందిగా కోరారు.

## సురవరం సుధాకర్ రెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**మందమర్రి, ఆగస్టు 23, సూర్య మేజర్ న్యూస్.**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించినటువంటి



ప్రజా నాయకుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడం పార్టీకి తీరని లోటని సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజు, ఏఐటీయూసీ బ్రాంచి జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్ లు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాపసభలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక గొప్ప మేధావిని, పోరాట స్ఫూర్తిని ఇచ్చిన గొప్ప నాయకుడిని నేడు దేశం కోల్పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ, యూనియన్ నాయకులు బండారి రాజేశం, సివి రమణ రావు, సట్ల కొండయ్య, ఎండి రసూల్, జెట్టి మల్లయ్య, రాజేష్ యాదవ్, ప్రేమ్ లాల్, ఆంటోని దినేష్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఫేస్ రికగ్నిషన్ ప్రక్రియ

**లక్షెట్టిపేట, ఆగష్టు 23, సూర్య మేజర్ న్యూస్ :**

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ ఆర్ ఎస్) నమోదు ప్రక్రియ శనివారం తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. విద్యార్థులు, అధ్యాపకుల కోసం ఈ ముఖ గుర్తింపు (ఫేస్ రికగ్నిషన్ ) వ్యవస్థ రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయబడుతోంది. దీని ద్వారా విద్యార్థుల హాజరు ఆటోమేటిక్‌గా నమోదు అవుతుంది. పరీక్షలలో భద్రత పెరుగుతుందని తెలిపారు. నకిలీ హాజరు, ఇంపర్సనేషన్ వంటి తప్పుడు చర్యలకు అడ్డుకట్ట వేయబడుతుంది. కాలేజ్ పరిపాలనమరింత పారదర్శకంగా, సమర్ధవంతంగా మారుతుందన్నారు.ఈ కార్యక్రమంలో, అధ్యాపకులు అశోక్ గౌడ్,అరవింద్,శ్రీనివాసరావు,బాలాజీ,చిన్నయ్య, హేమచందర్ మహేందర్, రాంప్రసాద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

